జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
బుధవారం 24, సెప్టెంబర్ 2025
www.prajajyothinews.com

## భాగ్యనగరంలో మహేంద్రుని జన్మదిన వేడుకలు



5లో..

## ఎస్ఎన్డిపి నాలా రెండవ దశ పనులు

# వెంటనే పూర్తి చేయాలి

### పలు కాలనీలో పర్యటించిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి



మహేశ్వరం, సెప్టెంబర్ 23, (ప్రజా జ్యోతి) మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 1వ, 5వ డివిజన్‌లలో వినాయక హిల్స్, నవార్ యాదిరెడ్డి కాలనీ, సౌభాగ్యలక్ష్మీ కాలనీల్లో మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి స్థానిక సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ గతంలో మాజీ ముఖ్యమంత్రి వర్షాలు వస్తున్నాయి అంటే సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి అన్ని రంగాలను అలర్ట్ చేసేవారు కానీ ఇప్పుడున్న ముఖ్యమంత్రి ఎలాంటి అవగాహన లేకుండా పరిపాలిస్తున్నారని అన్నారు. గతంలో వర్షం వస్తే చాలు కాలనీలు ముంపుకు గురై ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారు. ఈ సమస్యలను దృష్టిలో ఉంచుకుని మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు ఆధ్వర్యంలో కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసి ఎస్ఎన్డిపి నాలా పనుల మొదటి దశ విజయవంతంగా పూర్తి చేశారు. అయితే, రెండవ దశ పనులు నిధుల నిలిపివేసిన కారణంగా ఇట్టి పనులు నిలిచిపోవడం వల్ల మళ్లీ ప్రజలు ముంపు సమస్యలను ఎదుర్కొంటున్నారు" అని పేర్కొన్నారు. ఎటువంటి ఆటంకం లేకుండా రెండవ దశ పనులు త్వరితగతిన ప్రారంభించి, సమయానికి పూర్తి చేస్తే

వివరాలు 6లో..

## మైలార్దేవుపల్లిలో సుపారి హత్య కేసును ఛేదించిన పోలీసులు

- 9 లక్షలు తీసుకొని వ్యక్తిని హత్య చేసే కుట్ర భగ్నం
- ముగ్గురు నిందితులు అరెస్ట్
- 2 కత్తులు, 3 సెల్ ఫోన్లు, 2 బైకులు, 10,000 నగదు స్వాధీనం




## 24న పీపుల్స్ ప్లాజాలో పెద్దఎత్తున బతుకమ్మ వేడుకలు



2లో..

# వికలాంగులకు పెన్షన్ 6000 ఇవ్వాలి

**- వికలాంగుల హక్కుల జాతీయ వేదిక డివిజన్ అధ్యక్షుడు బోడ శ్రీనివాస్**

**- పెంచిన పింఛన్లు ఇవ్వాలని కొత్త పింఛన్లు మంజూరు చేయాలని ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం అందజేత**



**చేవెళ్ల సెప్టెంబర్ 23(ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వికలాంగులకు చేయూత పింఛన్దారులకు పెంచి ఇస్తానన్న పింఛన్లను వెంటనే ఇవ్వాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక చేవెళ్ల డివిజన్ అధ్యక్షులు బోడ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం చేవెళ్ల మండల కేంద్రంలో వికలాంగులకు పింఛన్ 6000 ఇవ్వాలని కొత్త పింఛన్లు మంజూరు చేయాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఆధ్వర్యంలో చేవెళ్ల ఆర్డిఓ కార్యాలయంలో డివిజన్ అధికారి రాజశేఖర్ వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా నాయకులు కాసాల యాదయ్య పాల్గొని మాట్లాడుతూ... అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే వికలాంగులకు 4016 నుండి 6 వేలకు చేయూత పింఛన్లు 2016 నుంచి 4 వేలకు పెంచుతామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చి 21 నెలలు గడుస్తున్న కానీ పింఛన్ల పెంపు కోసం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఇస్తున్న పింఛన్లు 1.92 లక్షల మంది పింఛన్లు 21 నెలల కాలంలో రద్దు చేశారని మండిపడ్డారు. ప్రజా ప్రభుత్వంలో 24.85 లక్షల మంది దరఖాస్తులు చేసుకున్నారని 21 నెలలు గడుస్తున్న పింఛన్ల కోసం లబ్ధిదారులు ఎదురుచూస్తున్నారని ప్రభుత్వం స్పందన లేదన్నారు. బడ్జెట్లో నిధుల కేటాయింపులు ప్రభుత్వం చేయూత పింఛన్ల కోసం అవసరమైన నిధులు కేటాయించలేదన్నారు. పింఛన్ తెంపు కొత్త పింఛన్ల మంజూరు చేయాలని లేని పక్షంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కుమార్ రజినీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# 24న పీపుల్స్ ప్లాజాలో పెద్దఎత్తున బతుకమ్మ వేడుకలు



**సికింద్రాబాద్ సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి)**
ప్రకృతిని,పూలను పూజించే గొప్ప పండుగ బతుకమ్మ అని మాజీమంత్రి,సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మంగళవారం ఆయన కంటోన్మెంట్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నేతలతో వెస్ట్ మారేడ్ పల్లిలోని క్యాంప్ కార్యాలయంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ నేడు విశ్వవ్యాప్తంగా జరుపుకోవడం మనకు ఎంతో గర్వకారణం అని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలి ముఖ్యమంత్రి గా కెసిఆర్ నాయకత్వంలోని ప్రభుత్వం 10సంవత్సరాల పాలనలో బతుకమ్మ విశిష్టతను పెంచే విధంగా ఘనంగా నిర్వహించిందని పేర్కొన్నారు. ఈ నెల 24న పీపుల్స్ ప్లాజాలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర మహిళా విభాగం ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ బతుకమ్మ ఉత్సవాలకు కంటోన్మెంట్ నియోజకవర్గం నుండి మహిళలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు.

**స్మశానవాటికల జోలికొస్తే ఊరుకునే ప్రసక్తే లేదు...** స్మశాన వాటికల జోలికొస్తే ఎంతటివారైనా వదిలే ప్రసక్తేలేదని ఎమ్మెల్యే హెచ్చరించారు. స్మశాన వాటికను ఆక్రమించి నిర్మాణం చేపట్టారన్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మంగళవారం రెవిన్యూ,జిహెచ్ఎంసి,పోలీస్ అధికారులతో కలిసి బన్సీలాల్ పేట డివిజన్ లోని సిసి నగర్ లో గల కుర్మ సంఘం స్మశాన వాటికను సందర్శించారు. ఎన్నో సంవత్సరాల నుండి తమ ఆధీనంలో ఉన్న స్మశాన వాటికను ఆక్రమించేందుకు కొందరు వ్యక్తులు నిర్మాణ పనులు చేపట్టారని స్థానికులు ఎమ్మెల్యే కు వివరించారు. ఈ ఘటనపై సికింద్రాబాద్ ఆర్ డి ఓ సాయిబాబాను వివరణ కోరగా స్థలం రికార్డ్ ప్రకారం స్మశాన వాటిక గానే ఉన్నదని వివరించారు. కానీ నిర్మాణదారుడు కోర్టు నుండి స్టే తీసుకున్నారని,కోర్టు స్టే ఇచ్చిన సర్వే నెంబర్,స్మశాన వాటిక సర్వే నెంబర్లు వేరు వేరు ఉన్నాయని ఎమ్మెల్యే కు వివరించారు. స్మశానవాటిక జోలికి వచ్చేవారిపై అవసరమైతే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. వెంటనే కోర్టుకు వాస్తవాలు నివేదించి స్టే ను రద్దు చేసేలా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. అక్రమ నిర్మాణానికి అనుమతులు ఎవరు ఇచ్చారో విచారణ జరిపి బాద్యులపై తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. స్మశాన వాటికలో ఎలాంటి నిర్మాణ పనులు చేపట్టకుండా సీజ్ చేయాలని సూచించారు. కేసు పరిష్కారం అయిన అనంతరం స్మశానవాటికలో అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించి అప్పగిస్తామని కుర్మ సంఘం నాయకులకు హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట కార్పొరేటర్ కుర్మ హేమలత,డిసి డాకు నాయక్,సికింద్రాబాద్ తహసీల్దార్ పాండునాయక్,మాజీ కార్పొరేషన్ చైర్మన్ గజ్జెల నగేష్,కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి,నాయకులు టిఎన్ శ్రీనివాస్,పాండు యాదవ్,శ్యాం,లోకనాథం,సృజన్,నళిని కిరణ్,అనిత ప్రభాకర్,కుర్మ సంఘం నాయకులు శివ ప్రసాద్,వెంకట్ బాబు,అరుణ్ కుమార్,సురేష్,బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు వెంకటేషన్ రాజు,నాయకులు లక్ష్మీపతి,ఏసూరి మహేష్,ప్రేమ్ కుమార్,శాంతి కుమార్,శ్రీకాంత్ రెడ్డి,కుమార్ యాదవ్,అబ్బాస్,ఫహీం తదితరులు ఉన్నారు.




# జెబిఎస్ ఎరుకల బస్తీలో అక్రమ నిర్మాణం కూల్చివేత

**సికింద్రాబాద్ సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి)** కంటోన్మెంట్ ఏరియాలోని రక్షణశాఖ భూములలో చేపట్టిన ఓ అక్రమ నిర్మాణాన్ని కంటోన్మెంట్,డిఈఓ అధికారులు నేలమట్టం చేశారు. జెబిఎస్ పికెట్ లోని ఎరుకల బస్తీలో నూతనంగా నిర్మాణంలో ఉన్న భవనాన్ని కంటోన్మెంట్,డిఫెన్స్ ఎస్టేట్స్ కార్యాలయ శాఖల అధికారులు భారీ పోలీస్ బందోబస్తు నడుమ మంగళవారం కూల్చివేతలు చేపట్టారు. రక్షణశాఖ భూములలో అనుమతులు లేకుండా ఎలాంటి నిర్మాణాలు చేపట్ట వద్దనే నిబంధనలు ఉన్నప్పటికీ,ఇంటి నిర్మాణదారులు నిబంధనలకు విరుద్ధంగా కట్టడాలు చేపట్టడంతో కంటోన్మెంట్ అధికార యంత్రాంగం కూల్చివేతలకు ఉపక్రమించింది. కాగా గతంలోనే ఈ అక్రమ భవన నిర్మాణానికి కంటోన్మెంట్ డిఫెన్స్ అధికారులు నోటీసులు జారీ చేసినప్పటికి భవన నిర్మాణదారులు స్పందించకపోవడంతో అధికారులు మంగళవారం ఉదయాన్నే బారి పోలీసు బందోబస్తు మధ్య కూల్చివేతలు చేపట్టారు. ఎంతో కష్టపడి నిర్మించుకుంటున్న ఆ ఇంటిని కూల్చివేయడంతో ఇంటి యజమాని కన్నీరు మున్నీరుగా విలపించారు. తమ ఇల్లు ఒక్కటే రక్షణశాఖ భూమిలో లేదని తమపై ఎవరో కక్ష సాధింపు ఫిర్యాదు చేయడంతోనే అధికారులు తమ ఇంటి భవనాన్ని కూల్చి వేశారని బాధితులు ఆరోపించారు. భవనాన్ని రీ కన్స్ట్రక్షన్ చేశామే తప్ప తాము డిఫెన్స్ భూమి ఆక్రమించి భవనాన్ని నిర్మించలేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.



# శంకర్ నగర్ కాలనీవాసుల విజ్ఞప్తి మేరకు కాలనీలో పర్యటించిన కళ్లెం



**అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి)** హయత్ నగర్ డివిజన్ పరిధిలోని శంకర్ నగర్ కాలనీవాసుల విజ్ఞప్తి మేరకు మంగళవారం హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి శంకర్ నగర్ కాలనీలో పర్యటించి కాలనీవాసుల నుండి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తమ కాలనీలో పూర్తిస్థాయిలో సీసీ రోడ్ల సదుపాయం లేదని దీంతో తాము తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కాలనీవాసులు కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. వారి సమస్యలను సావధానంగా ఆలకించిన కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి సమస్య పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు సుబ్బారావు, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# కంటోన్మెంట్ నూతన జాయింట్ సిఈఓ కు ఘనస్వాగతం



**సికింద్రాబాద్ సెప్టెంబర్ 23 (ప్రజాజ్యోతి)** సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు నూతన జాయింట్ సిఈఓ జె ఆశిక్ హుస్సేన్ కు మంగళవారం కార్యాలయ ఆవరణలో కంటోన్మెంట్ బోర్డు సివిలియన్ నామినేటెడ్ సభ్యురాలు భానుక నర్మద ఘన స్వాగతం పలికారు. ఇటీవల బదిలీ అయిన జాయింట్ సిఈఓ శ్రీమతి పల్లవి కి వీడ్కోలు పలికి,కంటోన్మెంట్ బోర్డు నూతన జాయింట్ సిఈఓ ను స్వాగతించారు. ఈ సందర్భంగా బదిలీపై వెళ్లిన,నూతన జాయింట్ సిఈఓ లను బోర్డు సభ్యురాలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బానుక మల్లికార్జున్,పలువురు బిజెపి నాయకులు,అధికారులు పాల్గొన్నారు.

# దేవి నవరాత్రులు నల్లపోచమ్మ ఆలయం వద్ద అన్నదానం



**సికింద్రాబాద్ సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి)**
దసరా శరన్నవరాత్రి మహోత్సవ నవరాత్రులు పురస్కరించుకొని న్యూ బోయినపల్లి బాపూజీనగర్ లోని శ్రీదేవి నల్లపోచమ్మ ఆలయం వద్ద ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమానికి కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ ముఖ్య అతిధిగా హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు నవరాత్రుల్లో ప్రతిరోజు వివిధ విశేషాలంకరణలో ఉన్న అమ్మవారిని భక్తిశ్రద్ధలతో భక్తులు పూజిస్తే కోరిన కోర్కెలు తీరుతాయని ఆయన తెలిపారు. ముఖ్యంగా ఈ దేవి నవరాత్రుల్లో ప్రతి రోజు ఆలయం వద్ద అన్నదానం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నవరాత్రులు ఆలయం వద్ద అన్నదానం నిర్వహించడానికి సహకరిస్తున్న దాతలు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పుట్టి నరసింహ,ప్రేం ముదిరాజ్,శ్రీకాంత్, రామరావు,నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# సెలవుల్లో తరగతులు నిర్వహిస్తే చర్యలు తీసుకోవాలి

## - ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ సభ్యుడు మాల చందు




**చేవెళ్ల సెప్టెంబర్ 23(ప్రజా జ్యోతి):** దసరా సెలవుల్లో తరగతులు నిర్వహిస్తున్న కళాశాల లు, పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ సభ్యుడు మాల చందు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో చందు మాట్లాడుతూ.. ప్రభుత్వం దసరా సెలవులు ప్రకటించిన కొన్ని కార్పొరేట్ ప్రైవేట్ విద్యా సంస్థలు పట్టించుకోవడంలేదని ఆయన మండిపడ్డారు. సెలవుల్లో తరగతులు నిర్వహిస్తున్న విద్యాశాఖ అధికారులు చోద్యం చూస్తున్నారని అన్నారు. యాజమాన్యాలు సెలవుల్లో కూడా తరగతులను నిర్వహిస్తూ విద్యార్థులను తీవ్ర ఒత్తిడికి గురిచేస్తున్నాయన్నారు. విద్యా సంస్థలు నడిపితే వాటి ముందు ప్రత్యక్ష ఆందోళనలు చేపడతామని ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కమిటీ హెచ్చరించింది.

# జాతీయ ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా డాబార్ ఉచిత ఆరోగ్య శిబిరాలు




**హైదరాబాద్, 23 సెప్టెంబర్ (ప్రజా జ్యోతి) :** జాతీయ ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌తో సహా భారత దేశం అంతటా 153 ఉచిత ఆరోగ్య శిబిరాలను విజయవంతంగా నిర్వహించినట్లు డాబర్ ఇండియా లిమిటెడ్ హెల్త్‌కేర్ ఓటీసీ ఆయుర్వేద మార్కెటింగ్ వైస్ ప్రెసిడెంట్ అజయ్ సింగ్ పరిహార్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. స్థానిక ఆయుర్వేద వైద్యులు, సంస్థల సహకారంతో వేలాది మందికి ఉచిత కన్సల్టేషన్స్, ఆరోగ్య పరీక్షలను అందించినట్లు పేర్కొన్నారు. సైన్స్ ఆధారిత ఆయుర్వేదంలో అగ్రగామి అయిన డాబర్ సమగ్ర ఆరోగ్యానికి తన నిబద్ధతను నొక్కి చెప్పిందన్నారు. ఆయుర్వేదాన్ని ప్రోత్సహించడంలో డాబర్‌కు సుదీర్ఘ చరిత్ర ఉందన్నారు.

# వినియోగదారుల అభిరుచులపై రూకం కాపిటల్ అధ్యయనం విడుదల

**హైదరాబాద్, సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి) :** ప్రాథమిక దశ వినియోగదారుల బ్రాండ్లను మద్దతు ఇస్తున్న వెంచర్ క్యాపిటల్ సంస్థ ఐన రూకం కాపిటల్ భారతీయ వినియోగదారుల మారుతున్న ప్రవర్తన, అభిరుచులు, కొనుగోలు డ్రైవర్లను విశదీకరించే ఒక సమగ్ర అధ్యయనాన్ని విడుదల చేసిందని రూకం కాపిటల్ స్థాపకురాలు, మేనేజింగ్ పార్ట్ నర్ అర్చన జాహగీర్దార్ మంగళవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ 'పర్పస్-డ్రివన్' బ్రాండ్లకు నగర వినియోగదారులు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. ఇది స్వదేశీ బ్రాండ్ల పట్ల ఒక కొత్త గర్వభావం వినియోగదారులు పట్టణాలు, నగరాలలో, ముఖ్యంగా హైదరాబాద్‌లో కొనుగోలు నిర్ణయాలను తీసుకునే విధానాన్ని ప్రభావితం చేస్తోందని అన్నారు. సగానికి పైగా ప్రజలు స్వదేశీ, చిన్న వ్యాపార బ్రాండ్ల నుండి షాపింగ్ చేయడాన్నే ఇష్టపడుతున్నారని చెప్పారు.

Rukam Capital

# వరద బాధితులకు ఆపన్న హస్తం అందించిన హయత్ నగర్ పోలీసులు

**అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి)** పోలీసులంటే నేరస్తుల పాలిట కఠినంగా వ్యవహరించడమే కాదని, అవసరమైన చోట కష్టాల్లో ఉన్నవారికి ఆపన్న హస్తం అందిస్తామంటూ నిరూపిస్తున్నారు హయత్ నగర్ పోలీసులు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు హయత్ నగర్ డివిజన్ పరిధిలోని బంజారా కాలనీలోకి భారీగా వర్షపు నీరు చేరి బంజారా కాలనీ జలదిగ్బంధనం చేసింది. ఇళ్లలోకి సైతం మోకాళ్ళ లోతు వరద నీరు చేరి కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కనీసం వంట చేసుకోవడానికి కూడా అవకాశం లేకపోవడం తో వారు ఆకలితో అలమటిస్తూ పస్తులు ఉంటున్నారు. హయత్ నగర్ పోలీసులు బంజారా కాలనీకి చేరుకొని అక్కడ వారి బాధలను స్వయంగా చూసి వారి మనసు చలించిపోయింది. జలదిగ్బంధనములో చిక్కుకున్న వారి కుటుంబ సభ్యుల ఆకలిని తీర్చాలని ఆలోచన వారిలో స్ఫురించింది. అనుకున్నదే తడవుగా వారికోసం భోజనాలు ఏర్పాటు చేసి వనస్థలిపురం ఏసిపి కాశిరెడ్డి, హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి. నాగరాజు గౌడ్ స్వయంగా తమ చేతులతో వడ్డన చేసి ఆత్మసంతృప్తి చెందారు. కష్టాల్లో ఉన్న బంజారా కాలనీవాసుల కుటుంబాలకు అన్నదానం చేసి వారి ఆకలి తీర్చిన



హయత్ నగర్ పోలీసులకు అభినందనలు వెల్లువెత్తాయి. ఈ కార్యక్రమంలో హయత్ నగర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పట్నం మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

## - జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన చేవెళ్ల కాంగ్రెస్ నాయకులు



**చేవెళ్ల సెప్టెంబర్ 23(ప్రజా జ్యోతి):** మాజీ మంత్రి ఎమ్మెల్సీ ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహేందర్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా చేవెళ్ల పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు ఆగిరెడ్డి, ముడిమ్యాల పిఎసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి, చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శి గుండాల రాములు, మాజీ సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు మధుసూదన్ గుప్తా, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు యాదవ్ శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పట్నం మహేందర్ రెడ్డి జన్మదిన సందర్భంగా చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయన నివాసంలో పూలమాలలతో శాలువాలతో ఘనంగా సన్మానించి కేక్ కట్ చేయించారు. జననేత పట్నం మహేందర్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రజలకు మరింత సేవ చేయాలని పార్టీలో ఉన్నతమైన పదవులు పొందాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, భీమయ్య, రవీందర్, సుధాకర్ నరసింహులు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# హైదర్ గూడలో ఘనంగా దేవి నవరాత్రి ఉత్సవాలు

## - దేవీ నవరాత్రుల సందర్భంగా హోమం, అన్నదాన కార్యక్రమం



**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ సర్కిల్ హైదర్ గూడ లోని పోచమ్మ దేవాలయంలో దేవి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. రెండవ రోజు శ్రీ గాయత్రి దేవిగా అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చింది. వేదపండితుల ఆధ్వర్యంలో అమ్మవారికి పూజ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం పలువురు భక్తులు అమ్మవారి మాల ధరించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ ఉత్సవాలు అక్టోబరు 2వ తేది వరకు ఘనంగా నిర్వహిస్తున్నామని దేవి నవరాత్రి ఉత్సవ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. మొదటి రోజు బాలాత్రిపుర సుందరిదేవి అకారంతో మొదలైన ఉత్సవాలు రెండవ రోజు గాయత్రి దేవి. అన్నపూర్ణ దేవి, శ్రీ కాత్యాయినీ దేవి, మహా లక్ష్మీదేవి, లలిత త్రిపుర సుందరి దేవి, మహా చండిదేవి, సరస్వతి దేవి, దుర్గాదేవి, మహిసాసురవమర్దిని దేవి. రాజరాజేశ్వరి దేవిగా ప్రతి రోజు అమ్మవారు పలు అవతారాల్లో భక్తులకు దర్శనం ఇవ్వనున్నట్లు తెలిపారు. కావున భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాలసుబ్రమణ్యం దంపతులు, శ్రీకాంత్ దంపతులు, ఆలయ కమిటీ అధ్యక్షులు చిట్టి గారు నరేందర్, బస్తీపెద్దలు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# మైలార్దేవుపల్లిలో సుపారి హత్య కేసును చేదించిన పోలీసులు

**-9 లక్షలు తీసుకొని వ్యక్తిని హత్య చేసే కుట్ర భగ్నం**

**- ముగ్గురు నిందితులు అరెస్ట్**

**- 2 కత్తులు, 3 సెల్ ఫోన్లు, 2 బైకులు, 10,000 నగదు స్వాధీనం**







**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి)** తొమ్మిది లక్షలు తీసుకుని ఓ వ్యక్తిని హత్య చేయడానికి చేసిన కుట్రను భగ్నం చేసి ముగ్గురు నిందితులను అరెస్టు చేసిన ఘటన మైలార్దేవుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. మైలార్దేవుపల్లి సిఐ నరేందర్ తెలిపిన వివరాలు ప్రకారం పోలీస్ స్టేషన్ పరిధిలోని వట్టపల్లికి చెందిన ఓ వ్యక్తి మరియు ఇమ్రాన్ ఖాన్ లో గతంలో పాత వాహనాల అమ్మకం కొనుగోలు వ్యాపారం చేసేవారు అయితే వారి వ్యాపార లాభాలు గొడవలు జరిగి విడిపోయారు ఒక సంవత్సరం క్రితం ఇమ్రాన్ ఖాన్ ను చంపాలనే ఉద్దేశంతో షేక్ అమీర్, మహమ్మద్ సోహెల్ మరి కొందరు వ్యక్తులు అతని ఇంటిపై దాడి చేసి చంపడానికి ప్రయత్నించగా మైలార్దేవుపల్లి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు కాగా నిందితులు షేక్ అమీర్, మహమ్మద్ సోయల్ మరియు ఇతర నిందితులను అరెస్టు చేసి జైలుకు పంపడం జరిగింది. అయితే అట్టి హత్యాయత్నం పాత గొడవలు మనసులో పెట్టుకొని వట్టిపల్లికి చెందిన ఓ వ్యక్తి చేయించినాడు. గత కొన్ని రోజుల నుండి మళ్ళీ అతనిని చంపాలని చూస్తున్నాడు. అని ఇమ్రాన్ ఖాన్ కు తెలిసి అట్టి వ్యక్తిని ఎలాగైనా చంపాలని ఇమ్రాన్ ఖాన్ తనకు తెలిసిన ఇబ్రహీం అనే వ్యక్తికి చెప్పగా ఇబ్రహీం తనకు తెలిసిన సైఫ్, శ్రీరామ్, షాబాజ్, బావజీర్ లను ఆదివారం రోజు బార్కాస్ లోని బొందల గడ్డ వద్దకు పిలిచి వారితో జరిగిన విషయం చెప్పి కుట్ర చేసి ఇట్టి వ్యక్తిని చంపేస్తే అందుకు గాను 9 లక్షల రూపాయలు సుపారిస్తానని చెప్పి మొదట అడ్వాన్సు కింద 60 వేల రూపాయలు, 4 కత్తులు అట్టి వ్యక్తి గుర్తుపట్టేందుకు అతని ఫోటోలు అందరికీ ఇచ్చాడు. మిగతా డబ్బులు పని అయిన తర్వాత ఇస్తానని చెప్పగా ఇమ్రాన్ ఖాన్ ఇచ్చిన డబ్బులలో నుండి తల పదివేలు ఐదు మంది పంచుకున్నారు. తర్వాత శ్రీరామ్ వారితో నేను ఫలక్నామాలోనే పోలీస్ డిపార్ట్మెంట్లో హెూంగార్డుగా పనిచేస్తున్నాను అని, పోలీసులు కొట్టకుండా చూసుకుంటానని, ఒకవేళ కేసైనా కేసు నుండి తప్పించే మార్గాన్ని చూస్తానని వారికి చెప్పారు. తర్వాత వారు అనుకున్న పథకం ప్రకారం సోమవారం యాసిన్ ఖాన్ వట్టపల్లిలోని నైస్ హెూటల్ వద్దకు వస్తాడని తెలుసుకొని అక్కడ అతనిపైన కత్తులతో దాడి చేసి చంపాలని అనుకొని వారికి ఇమ్రాన్ ఖాన్ ఇచ్చిన కత్తులతో వట్టపల్లిలోని నైస్ హెూటల్ వద్దకు రాత్రి సమయంలో మోటార్ సైకిల్ పై వచ్చి అట్టి వ్యక్తి గురించి ఎదురు చూస్తుండగా మైలార్దేవుపల్లి పోలీసులు నిందితులను పట్టుకునే ప్రయత్నం చేయగా అక్కడి నుండి పారిపోతుండగా వెంబడించి వట్టపల్లికి చెందిన మహమ్మద్ సైఫ్, ఫలక్నామకు చెందిన శ్రీశైలం ఇద్దరిని నిందితులని అదుపులోకి తీసుకొని, ప్రధాన సూత్రధారి అయిన ఇమ్రాన్ ఖాన్ ను వట్టపల్లిలోని అతని ఇంటి వద్ద అరెస్టు చేసి వారి వద్ద నుండి 2 కత్తులు, 3 సెల్ ఫోన్లు, 2 బైకులు, 10 వేల నగదును స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు.

# బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి



**- రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం రావడం కాయం**

**- రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి**

**- రాజేంద్రనగర్ బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ సెల్ కార్యదర్శిగా షేక్ ముక్తార్ నియామకం**

**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి)** బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ మైనార్టీ సెల్ కార్యదర్శిగా షేక్ ముక్తాన్ని నియమిస్తూ మంగళవారం నార్సింగిలో రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జ్ కార్తీక్ రెడ్డి నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ఎన్నికల్లో ఇచ్చిన కామిని అమలు చేయకుండా ప్రజలను మభ్యపెడుతూ కాలం వెల్లదిస్తుందన్నారు. హైడ్రా పేరుతో పేద ప్రజలు భయభ్రాంతులకు గురిచేస్తుంది అన్నారు. రాజేంద్రనగర్ అభివృద్ధి చేసింది మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బిఆర్ఎస్ ప్రభుత్వం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఇప్పటికి రెండు సంవత్సరాలు దగ్గర పడుతున్న నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి చేయకపోగా టిఆర్ఎస్ ప్రభుత్వంలో మంజూరైన మెట్రో రైలు నువ్వు సైతం రద్దు చేసింది అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాలపై టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఎప్పటికప్పుడు ప్రజలకు వివరిస్తూ ప్రజలను చైతన్యం చేయాలన్నారు. రాబోయే రోజులు బిఆర్ఎస్ ప్రభుత్వం రావడం ఖాయం అన్నారు. ఈ కార్యక్రమంలో నర్సింగి మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, నాయకులు షేక్ అజిత్, జమాల్, సయ్యద్, అసిఫ్, ఎండి సలీం, ఫరీదా బేగం, ఆశా బేగం, సంతోష్, శ్రీకాంత్ రెడ్డి, అక్బర్, గబ్బర్ సింగ్, నిజాముద్దీన్, వర్ధ చారి, మల్లేష్ ,చిరంజీవి,మహేష్, ఆనంద్, లక్ష్మయ్య, మహేష్, నరసింహ, ప్రియదర్శిని, జయమ్మ, గణేష్, మహిపాల్, ప్రసాద్, రాకేష్, విష్ణువర్ధన్, శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**



**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి)** తెలంగాణ శాసనమండలి చీఫ్ విప్ ఉమ్మడి రంగారెడ్డి ఎమ్మెల్సీ మాజీ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు హైదరాబాద్లోని ఆయన నివాసంలో ఘనంగా జరిగాయి. జన్మదిన వేడుకలలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పాల్గొని శాలువాలతో ఘనంగా సన్మానించి, కేక్ కట్ చేయించి, బుకే అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ తీగల అనిత రెడ్డి, నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన్ వేణు గౌడ్, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్, నాయకులు నీరటి రాజు ముదిరాజ్, రామకృష్ణారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి,దండు ఇస్తారి,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 24 నుండి 27 వరకు పిజెటిఏయూ - ఎస్కెఎల్టిఎచ్యూ యూజి కోర్సులలో ప్రవేశాలకు ప్రత్యేక కోటా కౌన్సిలింగ్

**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి)** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం పరిధిలోని వివిధ అండర్ గ్రాడ్యుయేట్ కోర్సులలో ప్రవేశాల కోసం ఈనెల 24 నుంచి 27 వరకు ప్రత్యేక కోటా సంయుక్త కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు రిజిస్ట్రార్ డాక్టర్ విద్యాసాగర్ తెలిపారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ లోని వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో ఈనెల 24 నుంచిప్రతిరోజు ఉదయం 10 గంటలకు ఈ ప్రత్యేక కోట కౌన్సిలింగ్ జరగనుందని ఆయన వివరించారు. ఈ కౌన్సిలింగ్ కు సంబంధించిన పూర్తి వివరాల కోసం విశ్వవిద్యాలయం వెబ్ సైట్ www.pjtau.edu.in సందర్శించవచ్చని డాక్టర్ విద్యాసాగర్ సూచించారు.

# రుణాలు సకాలంలో చెల్లించి ఋణ సౌకర్యం అర్హత పొందాలి

**- మల్కారం సహకార సంఘం చైర్మన్ ప్రభు సాగర్**

**- మల్కారం సహకార సంఘంపాలకవర్గ సమావేశం**



**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి)** రుణాలు సకాలంలో చెల్లించి ఋణ సౌకర్యం అర్హత పొందాలని మల్కారం సహకార సంఘం చైర్మన్ ప్రభు సాగర్ అన్నారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం మల్కారం సహకార సంఘం చైర్మన్ ప్రభు సాగర్ అధ్యక్షతన మంగళవారం మల్కారంలోని సహకార సంఘం కార్యాలయంలో పాలకవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సంఘము యొక్క లావాదేవీలు 17 కోట్ల టర్నోవర్ జరుగుచున్నవి అని తెలియజేశారు. సంఘంలోని వ్యవసాయ దారులందరు కూడ వారు పొందిన స్వల్పకాలిక, మధ్యకాలిక, ధీర్ఘకాలిక ఋణములను సకాలములో చెల్లించి తిరిగి ఋణ సౌకర్యము అర్హత పొందాలన్నారు. వ్యవసాయ దారులందరు కూడ వారు పొందిన స్వల్పకాలిక, మధ్యకాలిక, ధీర్ఘకాలిక ఋణములను సకాలములో చెల్లించి తిరిగి ఋణ సౌకర్యము కొరకు అర్హత పొందగలరు సంఘ అభివృద్ధికై మీ అందరి సహాయ సహకారలను అందించినందున సంఘ సభ్యులందరిని ధన్యవాదాలు తెలుపుతున్నారు. సంఘము రైతు సభ్యులకు పంట రుణాలు 1 కోటి, దీర్ఘకాలిక రుణాలు 3 కోట్లు, %ఎణ-జజదీ% హెచ్డిసిసిబి నుండి మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు పిండి లక్ష్మి కృష్ణా రెడ్డి, మహమ్మద్ వాజీద్ ఖాన్,మూడావత్ రెడ్యా తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వాస్తి నారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం



**చేవెళ్ల సెప్టెంబర్ 23(ప్రజా జ్యోతి):**చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో స్వాస్తి నారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మెడికల్ క్యాంప్ ను ఆసుపత్రి సూపర్డెండేట్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలో గైనిక్, జనరల్ సర్జన్, పీడియాట్రిక్ సేవలు కల్పించారు. ప్రజలకు మహిళలకు అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ...18 ఏళ్లు పైబడిన మహిళలందరికీ పోషకాహార సలహాలు, గుండె జబ్బులు, మధుమేహం, నోటి, గర్భాశయ క్యాన్సర్స్ వంటి వాటికి అవసరమైన నిర్ధారణ పరీక్షలు నిర్వహించి తదుపరి వైద్య సేవలు అందిస్తారన్నారు. ఈ వైద్య శిబిరాన్ని అక్టోబర్ 2 వ తేదీ వరకు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మీకాంత్ రెడ్డి, స్వర్ణలత ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ లో మహిళ హత్య కేసు వచ్చేదించిన పోలీసులు

**- ముగ్గురు నిందితులు అరెస్టు, 2 ఆటోలు, 4 సెల్ ఫోన్లు స్వాధీనం**

**- మహిళపై ముగ్గురు నిందితులు అత్యాచారం, హత్య నిందితులను రిమాండ్ తరలింపు**

**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి)** రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కిస్మత్పూర్ బ్రిడ్జి కింద దారుణంగా అత్యాచారం,హత్యకు గురైన మహిళ హత్య కేసు ను చేదించిన రాజేంద్రనగర్ పోలీసులు. ముగ్గురు నిందితులను అరెస్టు చేసి రిమాండ్ తరలించిన రాజేంద్రనగర్ పోలీసులు. రాజేంద్రనగర్ సిఐ క్యాస్ట్రో రెడ్డి తెలిపిన వివరాలు ప్రకారం ఈనెల 16వ తేదీన మల్లెపల్లి ప్రాంతానికి చెందిన 32 సంవత్సరాల మహిళ రాజేంద్రనగర్ హైదర్గూడా వద్ద ఉన్న కల్లు తాగి స్పృహ కోల్పోయింది దాన్ని గమనించిన లంగర్ హౌస్ కు చెందిన దుర్గా రెడ్డి ఆమెను బలవంతంగా ఆటోలో ఎక్కించుకొని కిడ్నాప్ చేసి శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని కే ఎల్ సి సి కన్వెన్షన్ సమీపంలోని నిర్మానుష ప్రాంతంలో ఆమెపై అత్యాచారం చేశాడు. అనంతరం రాజేంద్రనగర్ సర్కిల్ ఆరాంఘర్ పిల్లర్ నెంబర్ 306 వద్ద మహిళను వదిలి వెళ్ళిపోయాడు. అక్కడ మహిళకు గమనించిన టోలిచౌకి చెందిన దస్తగిరి ఖాన్, మహమ్మద్ ఇమ్రాన్ ఆమెను ఆటోలో బలవంతంగా ఎక్కించుకొని కిస్మత్పూర్ వద్ద ఉన్న బ్రిడ్జి కింద నిర్మాణ ప్రాంతానికి తీసుకెళ్లి ఆమెపై సామూహిక అత్యాచారం చేసి, హత్య చేశారు. అనంతరం మృతదేహాన్ని బ్రిడ్జి కింద చెట్ల పొదల్లో పడేసి పారిపోయారు. సీసీ కెమెరా రికార్డు ఆధారంగా నిందితులను గుర్తించి విచారించడంతో వాస్తవాలు ఒప్పుకున్నారు. ముగ్గురు నిందితులు దుర్గారెడ్డి, దస్తగిరి ఖాన్, మహమ్మద్ ఇమ్రాన్ లను అరెస్టు చేసి రిమాండ్ తరలించినట్లు తెలిపారు. వారి వద్ద నుండి రెండు ఆటోలు, నాలుగు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నామని అన్నారు.

## దసరాకు ఊరు వెళ్లే ప్రజలు జాగ్రత్తలు పాటించాలి

**- జినోమ్ వ్యాలీ సీఐ గోపగాని గురువయ్య గౌడ్**



**శామీర్ పేట్, సెప్టెంబర్ 23, (ప్రజాజ్యోతి)** దసరా పండగ సెలవుల్లో ఊరికి వెళ్లే ప్రజలు పోలీస్ శాఖ సూచించినలను జాగ్రత్తలను పాటించాలని జినోమ్ వ్యాలీ పోలీస్ స్టేషన్ (తుర్కపల్లి ) సీఐ గోపగాని గురువయ్య గౌడ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దసరా పండుగ సందర్భంగా సొంత ఊర్లకు వెళ్లే సమయంలో ప్రతి ఒక్కరు దొంగతనాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పండుగ సమయంలో సొంత ఊర్లకు వెళ్లాల్సి వస్తే బంగారం, వెండి, ఆభరణాలు, డబ్బులు బ్యాంకు లాకర్లు భద్రపరుచుకోవాలని, లేదంటే ఇంట్లో రహస్య ప్రదేశాల్లో దాచుకోవాలని అన్నారు. తాళం వేసి ఊరికి వెళ్తే పోలీస్ స్టేషన్లో తప్పకుండా సమాచారం ఇవ్వాలి అన్నా రు. గ్రామాలు, కాలనీలలో అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. బైక్ లకు తాళాలు వేసి ఇంటి ఆవరణంలో పార్క్ చేయాలన్నారు. నమ్మకమైన వాచ్ మెన్ లను నియమించుకోవాలన్నారు. అత్యవసర సమయంలో టోల్ ఫ్రీ నెం 100 కి డయల్ చేయాలన్నారు.

# భాగ్యనగరంలో మహేంద్రుని జన్మదిన వేడుకలు

**- జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే యాదయ్య**

**- పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపిన పామెన భీమ్ భరత్**



**చేవెళ్ల సెప్టెంబర్ 23(ప్రజా జ్యోతి):**జననేత మాజీ మంత్రి ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు భాగ్యనగరంలో ఘనంగా నిర్వహించారు. పట్నం మహేందర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా శాసన మండలిలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుభాకాంక్షల సందేశాన్ని పంపించారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు జితేందర్ రెడ్డి, తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి తోపాటు రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరసింహారెడ్డి, సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యేలు కాలే యాదయ్య, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, చేవెళ్ల మాజీ ఎమ్మెల్యేలు కేఎస్ రత్నం తో పాటు వివిధ నియోజకవర్గాల ఇన్చార్జీలు రామ్మోహన్ గౌడ్, వజ్రేష్ యాదవ్, బండి రమేష్, పరమేశ్వర్ రెడ్డి, మాజీ జడ్పీ చైర్ పర్సన్ తీగల అనిత రెడ్డి, సిరి సతీష్ రెడ్డి తదితరులు మహేందర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.





ఎల్బీనగర్, కూకట్పల్లి, చేవెళ్ల, తాండూర్ ప్రాంతానికి చెందిన కార్యకర్తలు వేలమంది మహేందర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తిరుపతికి చెందిన వేద పండితులు మహేందర్ రెడ్డి, సునీత దంపతులకు శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ఉండాలని ఆశీం-ర్వచనాలు అందజేశారు.

# గుండె సంబంధిత వ్యాధులపై నిరంతరం అప్రమత్తత అవసరం

**- ప్రముఖ గుండె వైద్య నిపుణుడు, టచ్ హాస్పిటల్స్ కార్డియాలజిస్ట్ డాక్టర్ బి.రాజేష్**



**హైదరాబాద్, సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి) :** భారత దేశంలో గుండె సంబంధిత వ్యాధులు పెరుగుతున్నాయని, గుండు సంబంధిత వ్యాధులపై నిరంతరం జాగ్రత్త వహించాలని ప్రముఖ గుండె వైద్య నిపుణుడు, టచ్ హాస్పిటల్స్ కార్డియాలజిస్ట్ డాక్టర్ బి.రాజేష్ సూచించారు. ఈ మేరకు గుండె సంబంధిత వ్యాధులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు అనే అంశంపై ఏర్పాటు చేసిన సదస్సులో ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా యువతలో గుండె వ్యాధుల సమస్య ఆందోళన కలిగించే స్థాయిలో ఉందన్నారు. వైద్య చికిత్సలు అభివృద్ధి చెందినప్పటికీ, గుండెను రక్షించుకోవడం వంటగది నుంచే మొదలవుతుందని అన్నారు. రోజువారీగా మన ప్లేట్లో ఉండే పండ్లు, కూరగాయలు, సంపూర్ణ ధాన్యాలు, తక్కువ కొవ్వు ప్రోటీన్లు, ఆరోగ్యకరమైన కొవ్వులు ఇవే గుండె ఆరోగ్యాన్ని కాపాడుతాయా లేదా నిశ్శబ్ద ఒత్తిడిలో పెడతాయా అనే దానిని నిర్ణయిస్తాయన్నారు. మంచి ఆరోగ్యానికి జీవనశైలి మార్పులు అవసరమని చెప్పారు. 2025లో గుండె ఆరోగ్యానికి ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిన రెండు ప్రధాన ఆహార విధానాలు ఉన్నాయన్నారు. డైటరీ అప్రోచెస్ టు స్టాప్ హైపర్ టెన్షన్(డాష్) అనే విధానం పాటించాలన్నారు. డైట్, మెడిటరేనియన్ డైట్ రెండూ సంపూర్ణ ఆహారాలపై ఆధారపడి ఉన్నప్పటికీ, దృష్టికోణంలో తేడాలు ఉన్నాయన్నారు. సోడియం(ఉప్పు)ని నియంత్రించడం, తక్కువ కొవ్వు పాలు, పప్పులు, సంపూర్ణ ధాన్యాలు వంటి ప్రోటీన్లను ఉపయోగించడం దీని ముఖ్య లక్షణాలు అని, మరొక వైపు మెడిటరేనియన్ డైట్లో ఆలివ్ నూనె, చేపలు, గింజలు, పండ్లు, కూరగాయలు ప్రాధాన్యం పొందుతాయని అన్నారు. దీనిలో కుటుంబంతో కలసి భోజనం చేయడం, శారీరక శ్రద్ధ, తగినంత నిద్ర వంటి జీవనశైలికి సంబంధించిన అంశాలు కూడా భాగం అని చెప్పారు. పోషణ అనేది కేవలం కాలరీల గురించి కాదని, ఇది శరీరంలోని సంకేత మార్గాలు, ఇన్ఫ్లమేషన్ నియంత్రణ, దీర్ఘకాల అవయవ సంరక్షణ అవసరమన్నారు. ప్రణాళిక చేసిన ఆహారం కేవలం కొన్ని వారాల్లోనే రక్తపోటు తగ్గించగలదని, ఎల్.డీ.ఎల్ కొలెస్ట్రాల్ తగ్గిస్తుందన్నారు. మెదడు ఆరోగ్యంపై కూడా ప్రభావం చూపుతుందన్నారు. దక్షిణ భారత రోగులకు స్థానిక ఆహార పదార్థాలు మునగ ఆకులు, కరివేపాకు, సజ్జ, రాగి, తాజా ఆహారం వీటిని డాష్ డైట్ మెడిటరేనియన్ డైట్ కలిపి తీసుకోవాలని సూచించారు.

# గెలిపించిన మహేశ్వరం ప్రజలకు సబితమ్మ ఏం చేసిందో చెప్పాలి

**-మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ తోనే అభివృద్ధి సాధ్యం**

**- ఏఐసీసీ కోఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి**

**మహేశ్వరం, సెప్టెంబర్ 23, (ప్రజా జ్యోతి)** మహేశ్వరం నియోజకవర్గం ముంపులకు గల కారణం మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అని ఏఐసీసీ కోఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో మంత్రి పదవిలో ఉన్న ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు వచ్చి ఫోటోలకు ఫోజ్ ఇవ్వడం తప్ప ప్రజల ఇబ్బందుల గురించి ఆలోచించిన పాపాన పోలేదని అన్నారు. కాంగ్రెస్ బీఫామ్ మీద గెలిచి తన సొంత ప్రయోజనాల కోసం పార్టీ ఫిరాయించిందని అన్నారు. గత పది ఏళ్లలో మంత్రిగా, ఎమ్మెల్యేగా మహేశ్వరం నియోజకవర్గానికి ఎన్ని నిధులు తీసుకొచ్చిందో చెప్పాలని అన్నారు. గెలిపించిన మహేశ్వరం ప్రజలకు సబితమ్మ చేసిందో చెప్పాలని అన్నారు. రాజకీయ లబ్ధి కోసం మాత్రమే ప్రజలకు హామీలు ఇచ్చి పదవులు తెచ్చుకొని ప్రజలను మోసం చేసిందే తప్ప ప్రజలకు జరిగిన మేలు ఏమీ లేదని అన్నారు. ఇప్పుడు అధికారం కోల్పోయిన ప్రజల నుంచి మెప్పు పొందడానిక కే ముంపు ప్రాంతాలల్లో పర్యటనలు చేస్తుందని అన్నారు. మహేశ్వరం నియోజకవర్గ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని ఆయన అన్నారు.



# పేదల భూములు లాక్కోవడం దుర్మార్గం

**- హస్తేపూర్ ను మరో లగచర్ల చేయొద్దు**

**- బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చటారి దశరథ్**



**చేవెళ్ల సెప్టెంబర్ 23(ప్రజా జ్యోతి):** 400 ఎకరాల పేదల సాగు భూమిని పెత్తందారుల కోసం ప్రభుత్వ లాక్కోవడం దుర్మార్గమని బిఆర్ఎస్ రాష్ట ప్రధాన కార్యదర్శి చటారి దశరథ్ ప్రభుత్వంపై మండిపడ్డారు. చేవెళ్ల మండల పరిధిలోని హస్తే పూర్ గ్రామంలో మంగళవారం బాధిత రైతులతో కలిసి బిఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చట్టారి దశరథ్ ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గ్రామంలో ఎస్సీ బీసీల 400 ఎకరాల భూమి ప్రాజెక్ట్ ప్రకటన ప్రజాభిప్రాయ సేకరణ చేయకుండా భూసేకరణ చట్టానికి వ్యతిరేకంగా ఎందుకు లాక్కుంటున్నారో తెలుపాలన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు ప్రభుత్వ భూములకు పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 400 ఎకరాలలో వ్యవసాయ ఆధారిత రైతు కుటుంబాలు బతుకుతున్నాయని చెప్పారు. నాడు పేద రైతుల బ్రతుకుతెరువు కోసం ఇచ్చిన భూములు ఇచ్చేందుకు రైతులు విముఖత వ్యక్తం చేస్తున్న గుట్టు చప్పుడు కాకుండా రైతుల బెదిరించి తీసుకోవడం చట్ట విరుద్ధమన్నారు. భూములకు భూములు ఇయ్యాలే తప్ప వేరే రకంగా మభ్యపెడతామంటే రైతులతో కలిసి ఉద్యమిస్తామన్నారు. ఎమ్మెల్యే చొరవ చూపి భూసేకరణ విరమింపచేయాలని కోరారు. లేనిపక్షంలో ప్రభుత్వం మరో లగాచర్ల తరహా ఉద్యమాన్ని చూడాల్సొస్తదని హెచ్చరించారు.

# ఎస్ఎన్డిపి నాలా రెండవ దశ పనులు వెంటనే పూర్తి చేయాలి

**పలు కాలనీలో పర్యటించిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి**







**మహేశ్వరం, సెప్టెంబర్ 23, (ప్రజా జ్యోతి)** మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 1వ, 5వ డివిజన్‌లలో వినాయక హిల్స్, నవార్ యాదిరెడ్డి కాలనీ, సౌభాగ్యలక్ష్మి కాలనీల్లో మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి స్థానిక సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ గతంలో మాజీ ముఖ్యమంత్రి వర్షాలు వస్తున్నాయి అంటే సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి అన్ని రంగాలను అలర్ట్ చేసేవారు కానీ ఇప్పుడున్న ముఖ్యమంత్రి ఎలాంటి అవగాహన లేకుండా పరిపాలిస్తున్నారని అన్నారు. గతంలో వర్షం వస్తే చాలు కాలనీలు ముంపుకు గురై ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారు. ఈ సమస్యలను దృష్టిలో ఉంచుకుని మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు ఆధ్వర్యంలో కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసి ఎస్ఎన్డిపి నాలా పనుల మొదటి దశ విజయవంతంగా పూర్తి చేశారు. అయితే, రెండవ దశ పనులు నిధుల నిలిపివేసిన కారణంగా ఇట్టి పనులు నిలిచిపోవడం వల్ల మళ్లీ ప్రజలు ముంపు సమస్యలను ఎదుర్కొంటున్నారు" అని పేర్కొన్నారు. ఎటువంటి ఆటంకం లేకుండా రెండవ దశ పనులు త్వరితగతిన ప్రారంభించి, సమయానికి పూర్తి చేస్తేనే ప్రజలకు శాశ్వత పరిష్కారం లభిస్తుంది. అంతేకాకుండా ఇప్పటికే పూర్తి చేసిన నాలాల్లో ఎక్కడికక్కడ చెత్త పేరుకుపోతున్నందున వాటిని పర్యవేక్షిస్తూ ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తే సమస్యలు తలెత్తవు" అని ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కమిషనర్ నాగమణి, డి.ఈ., ఏ.ఈ., బిఆర్ఎస్ అధ్యక్షులు రామిడి రామిరెడ్డి, పెద్దబావి ఆనంద్ రెడ్డి, బోయపల్లి శేఖర్ రెడ్డి, పెద్దబావి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కందుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచిత వైద్య శిబిరం

**- జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్ గీత**

**- వైద్యాధికారిణి డాక్టర్ హుమేరా సుల్తానా**





**మహేశ్వరం, సెప్టెంబర్ 23,(ప్రజా జ్యోతి)** కందుకూరు మండల కేంద్రంలోని మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వస్థనారి స్వశక్తి పరివార అభియాన్ కార్యక్రమంలో భాగంగా వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఆరోగ్య మహిళ బలమైన కుటుంబం నిర్మాణం గురించి సూపర్ స్పెషాలిటీ వైద్యులచే మండలంలోని వివిధ గ్రామాల నుండి వచ్చిన మహిళలు పిల్లలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. స్త్రీ జననేంద్రియ ప్రసూతి వైద్యనిపుణులు( గైనకాలజిస్ట్), జనరల్ మెడిసిన్ స్పెషలిస్ట్,జనరల్ సర్జన్ స్పెషలిస్ట్‌చెవి ముక్కు గొంతు నిపుణులు (ఇ ఎన్ టి స్పెషలిస్ట్)చర్మవ్యాధి నిపుణులు ( డెర్మటాలజీ స్పెషలిస్ట్ )మానసిక వైద్య నిపుణులు ( సైకియాట్రిక్ స్పెషలిస్ట్ ) మొదలగు స్పెషలిస్ట్ డాక్టర్లచే వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. అవసరమైన వారికి రక్త పరీక్షలు నిర్వహించి,మందులు పంపిణీ చేయడం జరిగిందని జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్ గీత, వైద్యాధికారిణి డాక్టర్ హుమేరా సుల్తానా తెలిపారు. ఈ క్యాంపు జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్ గీత, వైద్యాధికారిణి డాక్టర్ హుమేరా సుల్తానా, అఖిల, రఫిక్, సుదర్శన్, సూపర్వైజర్స్ రఘు, శ్యామల, పి హెచ్ సి సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

# రైతులకు పొలంబడి.. లింగాకర్షక బుట్టలు పంపిణీ

**పురుగులు తెగుళ్ల నివారణలో రైతులకు మెలకువలు**





**యాచారం, సెప్టెంబర్ 23 (ప్రజాజ్యోతి):** చౌదర్పల్లిలో మంగళవారం రైతులకు పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ శాఖ, కేంద్రీయ సవ ంగ్ర సస్యరక్షణ కేంద్రం హైదరాబాద్ సౌజన్యంతో టమాటా సాగులో రైతులకు క్షేత్ర పాఠశాల నిర్వహించారు. ట్రైకోడర్మా విరిడి, సుడోమోనాస్ వంటి బయో పెస్టిసైడ్, ట్రైకోకార్డ్స్ పంటలో ఎలా ఉపయోగపడతాయో వివరించారు. ఎన్పిఎస్ఎస్ మొబైల్ యాప్ ప్రాధాన్యతను తెలుపుతూ పంటను ఆశించే పురుగులు తెగుళ్లను ఎలా గుర్తించాలో తెలిపారు. పురుగు ఉనికిని గుర్తించడంతోపాటు పురుగు ఉధృతి నివారణ కోసం లింగాక ర్షక బుట్టల వాడకంపై అవగాహన కలిగించారు. అనంతరం రైతులకు లింగాకర్షక బుట్టలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ ప్లాంట్ ప్రొటెక్షన్ ఆఫీసర్ బసవన్నప్ప, ప్లాంట్ ప్రొటెక్షన్ ఆఫీసర్ వెంకట్ రెడ్డి, అసిస్టెంట్ ప్లాంట్ ప్రొటెక్షన్ ఆఫీసర్ ఉదయ్ శంకర్, ఏఈఓ రాధా పలువురు రైతులు పాల్గొన్నారు.

# ఉచిత నేత్ర వైద్య శిబిరానికి విశేష స్పందన




**శామీర్ పేట్, సెప్టెంబర్ 23,(ప్రజాజ్యోతి)** మేడ్చల్ జిల్లా అలియాబాద్ మున్సిపాలిటీలోనీ లాల్ గాడి మలక్పేట లో %×+ఖీ% స్వచ్ఛంద సంస్థ మరియు దాట్ల ఫౌండేషన్ బయోలాజికల్ ఈ కంపెనీ వారి సహకారంతో ఎమ్మెస్ రెడ్డి లయన్స్ ఐ హాస్పిటల్ మౌలాలి వారి చే ఉచిత కంటి పరీక్షలు,కంటి ఆపరేషన్లు సంబంధించిన ఉచిత వైద్య శిబిరానికిమంగళవారం విశేష స్పందన లభించింది. ఈ శిబిరంలో దాదాపు 100 మంది పాల్గొన్నారు. ఇందులో 22 మందికి కంటి ఆపరేషన్లు అవసరమని వైద్యులు గుర్తించారు. మరికొంత మంది లబ్ధిదారులకు కంటి అద్దాలు, రెటీనా సమస్యలు ఇతర కంటి వైద్యం అవసరమని గుర్తించారు. ఉచితంగా కంటి ఆపరేషన్ లను చేయడం జరుగుతుందనీ,కంటి అద్దాలు అవసరమైన వారికి అందించడం జరుగుతుందని నిర్వాహకులు ప్రజలకు తెలియజేశారు. ఈ ఉచిత కంటి వైద్య శిబిరంలో ఎమ్మెస్ రెడ్డి లయన్ హాస్పిటల్ స్టాఫ్ నరేందర్, సుదర్శన్ పాల్గొన్నారు. దాట్ల ఫౌండేషన్ నుంచి కృష్ణ చైతన్య,ఇలా సాగర్ శ్రీకాంత్ పాల్గొన్నారు. ఐ జి ఎఫ్( ) స్వచ్ఛంద సంస్థ నుంచి ప్రాజెక్టు కోఆర్డినేటర్ కుటికుప్పల రవి, ఎలబోయిన సాంబరాజు, మచ్చ మధు, మామిడి శెట్టి మహేష్ మరియు డాక్టర్ ఒర్రె భవాని ఆధ్వర్యంలో ఈ వైద్య శిబిరం నిర్వహించారు. లాల్ గడి మలక్పేట గ్రామ ప్రజలు సల్లూరి కిష్టయ్య, కాన్రెడ్డి అరుణ,తూముకుంట సుశీల, బండారు బిక్షపతి, మేకల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



## నవరాత్రి ఉత్సవాలకు మంత్రి పొన్నం ప్రభాకర్ ని ఆహ్వానించిన ఏఐసీసీ కోఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి



**మహేశ్వరం, సెప్టెంబర్ 23,(ప్రజా జ్యోతి)** శ్రీదేవి నవరాత్రి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో మహేశ్వరం నియోజకవర్గం లోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఆల్మాస్ గూడ గ్రామంలో నిర్వహిస్తున్న శ్రీదేవి శరన్నవరాత్రుల ఉత్సవాలలో పాల్గొనాలని రాష్ట్ర రవణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ని ఏఐసీసీ కోఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు రామిడి కృష్ణారెడ్డి, దిండు శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 10వ జాతీయ ఆయుర్వేద దినోత్సవం

### - తుక్కుగూడ మున్సిపల్ లో మెగా ఆయుర్వేదిక్ హెల్త్ క్యాంపు
### - మెగా ఆయుర్వేదిక్ హెల్త్ క్యాంపు ను ప్రారంభించిన
### - తుక్కుగూడ పురపాలక సంఘం ప్రత్యేక అధికారి బోనగిరి శ్రీనివాస్
### - మున్సిపల్ కమీషనర్ వాణి రెడ్డి



**మహేశ్వరం, సెప్టెంబర్ 23,(ప్రజా జ్యోతి)** మెగా ఆయుర్వేదిక్ హెల్త్ క్యాంపు ను తుక్కుగూడ పురపాలక సంఘం ప్రత్యేక అధికారి బోనగిరి శ్రీనివాస్, మున్సిపల్ కమీషనర్ వాణి రెడ్డి ప్రారంభించారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ తుక్కుగూడ మున్సిపల్ లో 10వ జాతీయ ఆయుర్వేద దినోత్సవం పురస్కరించుకొని డిపార్ట్మెంట్ అఫ్ ఆయుష్ ,తెలంగాణ స్టేట్ , రంగారెడ్డి జిల్లా, రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ రవి నాయక్ అధ్వర్యంలో మెగా ఆయుర్వేదిక్ హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగింది. హెల్త్ క్యాంపు లో పేషెంట్స్ కు బీపీ , షుగర్ దీర్ఘకాలిక రోగులకు పరిక్షలు నిర్వహించి , రోగులకు అవసరమైన ఆయుర్వేదిక్ మందులు పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డి ఈ మహిపాల్, మేనేజర్ డి సౌమిక్ ,మల్లేష్ ఆర్ ఐ ,డాక్టర్ జయశ్రీ రంగారెడ్డి జిల్లా ఇంచార్జి డాక్టర్ ఉమారాణి ,డాక్టర్ జయ ప్రకాష్ ,డాక్టర్ శృతి ,డాక్టర్ సూర్య నాయక్ పురపాలక సిబ్బంది , పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## దుర్గమ్మ ఆశీస్సులు ప్రజలపై ఉండాలి

### - పామెన గ్రామ మాజీ సర్పంచ్ ధవల్గారి గోపాల్ రెడ్డి
### - భక్తుల కోసం అన్న మహా ప్రసాద కార్యక్రమం ఏర్పాటు





**చేవెళ్ల సెప్టెంబర్ 23(ప్రజా జ్యోతి):** దుర్గమ్మ ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని పామెన గ్రామ మాజీ సర్పంచ్ ధవల్గారి గోపాల్ రెడ్డి అన్నారు. చేవెళ్లను నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాలలో భాగంగా చేవెళ్ల రచ్చబండ వద్ద ఏర్పాటుచేసిన దుర్గామాత ను పామెన గ్రామ మాజీ సర్పంచ్ ధవల్గారి గోపాల్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మ ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలని వారి ఆకాంక్షించారు. అనంతరం భక్తుల కోసం మహా అన్నప్రసాద కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. భక్తులు అన్న ప్రసాద కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం సిల్వర్ డెల్ స్కూల్ విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పత్తి కొనుగోలులో రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలి

**పరిగి, సెప్టెంబర్ 23 (ప్రజాజ్యోతి) :**జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం రైతుల పత్తి కొనుగోలుపై సిసిఐ అధికారులు పత్తి మిల్లుల యాజమానులు, వ్యవసాయ అధికారులు అలాగే మార్కెటింగ్ శాఖ అధికారులతో అడిషనల్ కలెక్టర్ లింగయ్య నాయక్ జరిపిన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పరిగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భూమన్న గారిపరశురాం రెడ్డి పాల్గొని రైతుల పక్షాన పత్తి కొనుగోలు పై మాట్లాడుతూ పత్తి కొనుగోలులో రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పత్తిని కొనుగోలు చేయాలని రైతులకు ఎలాంటి అవకతవకలు జరగకుండా చూడాలని అధికారులను కోరారు.



## మెగా వైద్య శిబిరానికి మంచి స్పందన

### -వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

**తాండూర్ సెప్టెంబర్ 23 ప్రజా జ్యోతి :-** తాండూరు పట్టణ శివారులోని ప్రభుత్వ మతాశిశు ఆస్పత్రిలో మంగళవారం రోజు తాండూర్ డిప్యూటీ డియంహెచ్ఓ డాక్టర్ రవీంద్ర యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా వైద్య శిబిరాన్ని తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని అనేకమంది పేద ప్రజలకు ఈ వైద్య శిబిరం ఎంతగానో ఉపయోగపడిందని చెప్పారు. వైద్యఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ మెగా వైద్య శిబిరం (స్వస్థ్ నారి సశక్త్ పరివార్ అభియాన్) ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తకంగా నిర్వహిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు.



## సెలవుల్లోనూ మొక్కలకు జీవం అందించిన చిన్నారి




**చేవెళ్ల సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి):**దసరా సెలవుల్లోనూ బాధ్యతను మరవకుండా చేవెళ్ల ఆదర్శ పాఠశాల 7వ తరగతి విద్యార్థిని లక్ష్మీ తేజ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఔషధ మొక్కలకు ప్రతిరోజూ నీళ్లు పోస్తూ అందరికీ ఆదర్శంగా నిలిచింది. కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ ఆధ్వర్యంలో యంగ్ ఎర్త్ లీడర్స్ ప్రోగ్రాంలో భాగంగా ఏర్పాటు చేసిన ఈ మొక్కల సంరక్షణలో చిన్నారి ముందుకు వచ్చి రెండు రోజులుగా నిరంతరంగా సేవ చేస్తోంది. చిన్నారిలోని ఆసక్తిని గుర్తించిన పీడీ ఆంజనేయులు ఆమెకు అవసరమైన సదుపాయాలు కల్పించారు. లక్ష్మీ తేజ మాట్లాడుతూ... దసరా పండుగను కేవలం దీపాలు, మిఠాయిలతోనే కాకుండా, మా పాఠశాల ఆవరణంలోని ఔషధ మొక్కలకు జీవం పోస్తూ జరుపుకుంటాను. ప్రతి రోజు కొద్దిసేపు నీళ్లు పోస్తే మొక్కలు సజీవంగా ఉంటాయి, రేపటి రోజున ఇవే మన ఆరోగ్యాన్ని కాపాడతాయి అని తెలిపింది.

## పట్నం మహేందర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు

**శామీర్ పేట్, సెప్టెంబర్ 23, (ప్రజాజ్యోతి)** రాష్ట్ర ప్రభుత్వ ఛీఫ్ విప్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా రాష్ట్ర సర్పంచుల ఫోరం మాజీ అధికార ప్రతినిధి గరిసెల సురేందర్ ముదిరాజ్, మేడ్చల్ జిల్లా రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ బీమిడి జైపాల్ రెడ్డి లు మంగళవారం బంజారాహిల్స్ లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



## దుర్గమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే యాదయ్య



**చేవెళ్ల సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి):**దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా చేవెళ్ల పట్టణంలో రచ్చబండ వద్ద కొలువుదీరిన దుర్గాదేవి అమ్మవారిని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... నియోజకవర్గంలోని ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, భక్తులు మరియు పట్టణవాసులు తదితరులు పాల్గొన్నారు.